
www.suryaa.com cinema@suryaa.com

సినిమా ప్రత్యేక అనుబంధం

సూర్య చిత్ర

ENTERTAINMENT UNLIMITED







అవ్‌నీత్ కౌర్

# లోక్‌సభలో సినీ గ్లామర్?

**సినీ ఇండస్ట్రీలో తమకంటూ మంచి ఫేమ్ సంపాదించిన నటీనటులు తర్వాత రాజకీయాల్లోకి ఎంట్రీ ఇచ్చి అక్కడ కూడా సత్తా చాటారు. కొంతమంది నటులు సొంత పార్టీ పెట్టుకొని ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి ముఖ్యమంత్రిగా కొనసాగారు. ఎన్టీఆర్,ఎంజీఆర్, విజయ్ కాంత్, కమల్ హాసన్ తో పాటు ఈ మధ్యనే విజయ్ కూడా కొత్తగా ఓ పార్టీ పెట్టిన విషయం తెలిసిందే. ఇలా ఎంతోమంది సినీ నటులు కొత్త పార్టీలు స్థాపించి ప్రభంజనం సృష్టించారు. నిన్న దేశ వ్యాప్తంగా సార్వత్రిక ఎన్నికల ఫలితాలు వెలువడ్డాయి.. ఈసారి ప్రధాన పార్టీల తరుపు నుంచి సినీ తారలు పోటీ చేసి గెలిచారు. ఇంతకీ ఆ తారలు ఎవరు.. ఏ పార్టీ నుంచి గెలిచారనేది అధికారికంగా వెల్లడైంది. అయితే, చాలా చోట్ల సినీ తారలు పోటీలో నిలిచినా.. వారిలో కొద్ది మంది గెలిచారు.**

దేశంలో ఏడు దశల్లో జరిగిన లోక్ సభ ఎన్నికల్లో సినీ తారలు మెరిశారు. ఇండస్ట్రీలో తమకంటూ మంచి పేరు సంపాదించిన పలువురు నటీనటులు ఈసారి ఎన్నికల్లో తమ అదృష్టాన్ని పరీక్షించుకున్నారు. మంగళవారం (జూన్4)న వెలువడిన ఫలితాల్లో ఘన విజయం అందుకున్నారు. లోక్ సభ ఎన్నికల ఫలితాల్లో బీజేపీ నేతృత్వంలోని ఎన్‌డీఏ కూటమి 293 సిట్లు మెజార్టీ సాధిస్తే.. కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలోని భారత కూటమికి 234 సీట్లు వచ్చాయి. ఈసారి ఎంపీ స్థానాలకు పలువురు సినీ ప్రముఖులు సందడి చేశారు. ఈ సారి లోక్ సభ స్థానాలకు పోటీ చేసి గెలిచి అధ్యక్షా అనేది ఎవరో? తెలుసా.. వారి వివరాలు మీ కోసం..



## బాలయ్య హ్యాట్రిక్?

హిందూపురంలో సినీ నటుడు, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఘనవిజయం సాధించారు. వైసీపీ అభ్యర్థి టీఎన్ దీపికపై




ఆయన 31,602 ఓట్లతో గెలుపొందారు. ఇది ఆయనకు హ్యాట్రిక్ విజయం. ఎన్టీ రామారావు రాజకీయాల్లో ఉన్నప్పటి నుంచే కంచుకోటగా ఉన్న హిందూపురంలో.. బాలకృష్ణ 2014 నుంచి విజయం సాధిస్తూ వస్తున్నారు. 2014లో 81,543 ఓట్ల మెజార్టీతో విజయఢంకా మోగించిన ఆయన.. 2019లో 91,704 వేల ఓట్ల మెజార్టీతో అఖండ విజయాన్ని నమోదు చేశారు. అయితే.. 2019లో టీడీపీ ఓడిపోవడంతో బాలకృష్ణ ప్రతిపక్ష నేతగా కొనసాగారు. ఇప్పుడు 2024లోనూ సమీప వైసీపీ అభ్యర్థి టీఎన్ దీపికను భారీ మెజారిటీతో ఓడించి విజయకేతనం ఎగరవేశారు. దీంతో.. నందమూరి అభిమానులతో పాటు టీడీపీ శ్రేణులు సంబరాలు చేసుకుంటున్నారు. అటు.. బాలయ్యకు శుభాకాంక్షలు తెలపడం కోసం భారీఎత్తున ఫ్యాన్స్, పార్టీ కార్యకర్తలు తరలివచ్చారు. అక్కడ వారి సంబరాలు అంబరాన్ని అంటాయి.

**హేమామాలిని:** భారతీయ చలన చిత్ర రంగంలో ఈ పేరు గురించి ప్రత్యేక పరిచయం అక్కర లేదు. ఒకప్పుడు బాలీవుడ్‌ని ఏలేసిన డ్రీమ్ గర్ల్. నటి, నిర్మాత, దర్శకులుగానే కాదు ట్రెడిషనల్ డ్యాన్సర్‌గా మంచి గుర్తింపు సంపాదించింది. పలు యాడ్స్ లో నటించింది. బీజేపీ అభ్యర్థినిగా మధుర నియోజకవర్గం నుంచి వరుసగా మూడో సారి ఘన విజయం సాధించింది. సమాజ్ వాది పార్టీ అభ్యర్థిపై 2,93,407 ఓట్ల ఆదిక్యతతో గెలుపొందింది.





**కంగనా రౌనత్ :** బాలీవుడ్‌లో కాంట్రవర్సీలకు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచిన ప్రముఖ నటి కంగనా రౌనత్ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కరలేదు. బాలీవుడ్ క్వీన్ గా పిలిచే ఈ అమ్మడు కెరీర్ బిగినింగ్‌లో మోడల్‌గా కొనసాగించింది. బాలీవుడ్‌లోనే కాదు తెలుగు, తమిళ చిత్రాల్లో కూడా నటించింది. ఇప్పుడు లోక్‌సభ ఎన్నికల ద్వారా ప్రత్యక్ష రాజకీయాల్లోకి ఎంట్రీ ఇచ్చింది. హిమాచల్ ప్రదేశ్ తన స్వస్థలం మండి నుంచి బీజేపీ అభ్యర్థిగా పోటీ చేసి కాంగ్రెస్ అభ్యర్థి విక్రమాదిత్య సింగ్ పై 74,755 ఓట్ల మెజార్టీతో తెలుపొందింది.





**అరుణ్ గోవిల్ :** ఒకప్పుడు బుల్లితెరపై వచ్చిన రామాయణం సీరియల్ లో రాముడి పాత్రలో కనిపించిన అరుణ్ గోవిల్ కోట్ల మంది ప్రజాభిమానం సంపాదించారు. తర్వాత పలు సినిమాల్లో నటించారు. తెలుగులో కూడా ఆయన కొన్ని సిని మాల్లో నటించి మెప్పించారు. అరుణ్ గోవిల్ ఇటీవల ఆర్టికల్ 370 మూవీలో ప్రధాని పాత్రలో నటించారు. ఈ చిత్రం మంచి విజయం సాధించింది. ఈ సారి ఎన్నికల్లో ఆయన బీజేపీ తరుపు నుంచి ఉత్తర్ ప్రదేశ్ లోని మీరట్ నుంచి పోటీ చేశారు.సమాజ్ వాది పార్టీ అభ్యర్థిపై సునిత వర్మపై 10,585 ఓట్ల ఆధిక్యతతో గెలుపొందారు.



3వ పేజీ తరువాయి...

# కళ్యాణ విజయం..

3వ పేజీ తరువాయి...

**జనసేనాని పవన్ కల్యాణ్ పిఠాపురం నుంచి 70,279 ఓట్ల మెజార్టీతో గెలిచారు. అసెంబ్లీలో అడుగుపెట్టాలనే తన కోరికను నెరవేర్చుకున్నారు. రాజకీయాలలో సహనం చాలా ముఖ్యమని తన పదేళ్ల ప్రస్థానంతో జనసేనాని నిరూపించారనేది రాజకీయ విశ్లేషకుల మాట. పిఠాపురంలో పవన్ కల్యాణ్ పోటీ చేస్తున్నారని ప్రకటించగానే ఆయన గెలుపు ఖాయమంటూ జనసేన శ్రేణులు సంబరాలు చేసుకున్నాయి.**



అక్కడ తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా నిలబడతారని భావించిన ఎస్వీఎస్ఎన్ వర్మ పవన్‌కు మద్దతు ఇస్తారా లేదా అనే సందిగ్ధం నెలకొంది. అయితే, ఎమ్మెల్సీని చేస్తానని వర్మకు చంద్రబాబు హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే వర్మకు తగిన మద్దతు ఇస్తానని పవన్ కల్యాణ్ కూడా చెప్పడంతో తెలుగుదేశం, జనసేన కేడర్ కలిసి పనిచేయడం సులువైపోయింది. పవన్ కల్యాణ్‌ను ఓడించడమే లక్ష్యంగా వైసీపీ అక్కడ కాపు సామాజిక వర్గానికే చెందిన వంగా గీతను బరిలోకి దించింది. దీని ద్వారా ఆ సామాజిక ఓట్లు భారీగా చీలిపోయి పవన్ ఓటమి చవిచూస్తారనే వైసీపీ భావించిందనేది విశ్లేషకుల మాట. మరో పక్క ముద్రగడ పద్మనాభం లాంటివారు పవన్ కల్యాణ్‌ను ఓడించాలంటూ పిలుపునివ్వడంతో రాష్ట్రం మొత్తం పిఠాపురంపైనే దృష్టి సారించింది.

## కూటమి హీరో కల్యాణే

జనసేన పార్టీని స్థాపించి 8 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా గుంటూరు జిల్లా ఇప్పటం గ్రామంలో మార్చి 14, 2022లో జరిగిన ఆవిర్భావ దినోత్సవ సభలో పవన్ కల్యాణ్ 'ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలనివ్వను' అని ప్రకటించారు. ఈ ప్రకటనే ఏపీ రాజకీయాలలో అనూహ్య మార్పుకు కారణమైందని భావిస్తారు. అప్పటిదాకా జనసేన 2019 తరహాలోనే 2024 ఎన్నికలలోనూ ఒంటరిగా పోటీ చేస్తుందనుకున్నారు.

కానీ, పవన్ ప్రకటనతో ఆ పార్టీ తెలుగుదేశంతో జట్టుకడుతుందనే విశ్లేషణలు మొదలయ్యాయి. పవన్ కూడా ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకుండా ఉండాలంటే తన ఒక్కడి వల్లే కాదని, అందుకు 2019 ఎన్నికలు ప్రత్యక్ష ఉదాహరణ అని తన శ్రేణులకు బహిరంగంగానే చెప్పారు. “నా సభలకు వచ్చారు, చప్పట్లు కొట్టారు. కానీ ఓట్లేసేటప్పటికీ నన్ను వదిలేశారు. కానీ నాకు బాధ లేదు. ఎందుకంటే నేను మీ కోసం పని చేస్తున్నాను” అని పవన్ తన శ్రేణులకు చెప్పారు. తనను రెండుచోట్లా ఓడించి, కేవలం ఒకే ఒక్కసీటులోనే పార్టీని గెలిపిస్తే, ఒంటరి పోరు ఎలా చేయగలమంటూ తన కేడర్‌ను ప్రశ్నించి వారిని ఒప్పించారు. ఆ తరువాత ఆయన బీజేపీ, టీడీపీ, జనసేన కూటమి ఏర్పడటంలో కీలక పాత్ర పోషించారు.

## ఎక్కడ నెగ్గాలో కాదు..

ఎక్కడ నెగ్గాలో కాదో ఎక్కడ తగ్గాలో తెలియాలి అని పవన్ కల్యాణ్ తరచూ చెబుతుంటారు. ఇందుకు తగ్గట్టే ఆయన తన బలాన్ని, బలహీనతలను సరిగ్గా అంచనా వేసుకుని, కూటమి కట్టడమే లక్ష్యంగా అసెంబ్లీ సీట్లు, పార్లమెంటు సీట్లను బీజేపీతో కలిసి సర్దుబాటు చేసుకున్నారు. కూటమి పోటీలో భాగంగా జనసేన 21 అసెంబ్లీ స్థానాలు, 2 ఎంపీ స్థానాలలోనూ, బీజేపీ 10 అసెంబ్లీ స్థానాలు, 6 ఎంపీ స్థానాలు దక్కాయి. 2019 ఎన్నికలలో నోటా కంటే తక్కువ ఓట్లు సాధించిన బీజేపీకి 10 అసెంబ్లీ స్థానాలు, 6 ఎంపీ స్థానాలు ఇవ్వడంపై ఆశ్చర్యం వ్యక్తమైనా, పవన్ కు మాత్రమ తమ కూటమిపై గట్టి నమ్మకం ఉంది. ఇప్పుడా నమ్మకమే నిజమవడమేకాక, తాము నిలబడిన స్థానాల్లో సంపూర్ణ ఆధిక్యం ప్రదర్శించగలిగింది. ముఖ్యంగా జనసేన తాను పోటీ చేసిన 21 అసెంబ్లీ స్థానాలలోనూ, 2 పార్లమెంటు స్థానాల్లో నూ విజయం సాధించి నూరుశాతం ఫలితాలు సాధించిన పార్టీగా నిలిచింది. అలాగే బీజేపీ 8 అసెంబ్లీ స్థానాల్లో విజయం సాధించింది. 3 ఎంపీ స్థానాల్లోనూ గెలిచింది.

పవన్ కల్యాణ్ తనను తాను తగ్గించుకోవడం ద్వారా కూటమి విలువ పెంచారన్నది విశ్లేషకుల మాట.

## ప్రజారాజ్యం తెచ్చిన మార్పు

“ఎంత సుదీర్ఘ ప్రయాణమైనా సరే ఒక్క అడుగుతోనే ప్రారంభమవుతుంది. మార్పు కోసం రాజకీయాల్లోకి వచ్చాను. బలమైన రాజకీయ వ్యవస్థ ఉండాలని వచ్చాను. నాతో కలసి ప్రయాణం చేయడానికి మీరు సిద్ధమా”– జనసేన వెబ్‌సైట్ ఓపెన్ చేయగానే డిఫాల్ట్‌గా కనిపించే ప్రశ్న ఇది.

పవన్ కల్యాణ్ రాజకీయ ప్రయాణానికి పై ప్రశ్న ఓ అద్దంలా కనిపిస్తుంటుంది. తన బలమేమిటో, తన బలహీనతలేమిటో పవన్ కల్యాణ్ బాగానే ఆకళింపు చేసుకున్నారు. తన అన్న మెగాస్టార్ చిరంజీవి స్థాపించిన ప్రజా రాజ్యం పార్టీనే ఆయనకు ఈ అనుభవాన్ని ఇచ్చిందని అంటారు. రాజకీయాలు వేరు, సినిమాలు వేరు అనే ఎరుకను పవన్ కల్యాణ్ గ్రహించగలిగారని చెబుతారు. 2014లో పవన్ కల్యాణ్ జనసేన పార్టీని ఎన్నికల సంఘం వద్ద నమోదు చేశారు. విభజిత ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం తమ పార్టీ ఎన్నికలలో పోటీ చేయదని ఆయన అప్పట్లో ప్రకటించారు. అభివృద్ధి కోసం తెలుగుదేశం, బీజేపీలకు మద్దతు ఇస్తామని చెప్పారు. ఆ ఎన్నికలలో చంద్రబాబు, మోదీలతో పవన్ ప్రచారం చేశారు.



## పాచిపోయిన లడ్డూలు.. ఘోర ఓటమి

2014 ఎన్నికల నాటికి, 2019 ఎన్నికల నాటికి జనసేన ప్రయాణంలో అనేక మార్పులు చోటు చేసుకున్నాయి. ఆంధ్రప్రదేశ్‌కు ఇస్తామని ప్రత్యేక హెూదా విషయంలో బీజేపీ మాట తప్పిందని ప్రత్యేక ప్యాకేజీ పేరుతో పాచిపోయిన లడ్డూలు ఇచ్చిందని పవన్ కల్యాణ్ విమర్శించారు.

దీని తరువాత పవన్ 2019 ఎన్నికలలో వామపక్షాలతోనూ, బిఎస్పీతోనూ కలిసి కూటమిగా బరిలోకి దిగారు. గాజువాక, భీమవరం స్థానాలనుంచి పవన్ పోటీ చేశారు. కానీ ఆ ఎన్నికలలో జనసేనాని ఘోర ఓటమి చవిచూశారు. ఆయన పోటీ చేసిన రెండుచోట్లా ఓటమిపాలయ్యారు. జనసేన ఒకే ఒక్క సీటు గెలుచుకుంది. రాజోలు నియోజకవర్గం నుంచి రాపాక వరప్రసాద్ మాత్రమే జనసేన నుంచి గెలుపొందారు. తరువాత ఆయన కూడా వైసీపీకి అనుకూలంగా మారిపోయారు. ఆ ఎన్నికలలో జనసేన 6 శాతం ఓట్లు సాధించింది.

## 2024 ఎన్నికలలో..

2024 ఎన్నికలలో ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలనివ్వను అంటూ పవన్ కల్యాణ్ చేసిన ప్రకటన తరువాత అందుకు తగిన కార్యాచరణ వైపు కదిలారు.

అయితే జనసేన, టీడీపీ కలిసి పోటీ చేస్తాయా లేదా అనే సందిగ్ధం ఓ వైపు, దమ్ముంటే పవన్ కల్యాణ్ ఒంటరిగా పోటీచేయాలంటూ వైసీపీ శ్రేణుల సవాళు మరోవైపు కూటమి ఏర్పాటుపై సందేహాలు కలిగించాయి.

పైగా ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలకు పవన్ కల్యాణ్ ఆర్థిక సాయం అందించడం, వారాహి యాత్ర వంటి వాటివల్ల ఆయన గ్రాఫ్ పెరిగిందని జనసైనికులలో నమ్మకం పెరిగింది. అదే సమయంలో 2023 సెప్టెంబర్ 9న చంద్రబాబును తెల్లవారుజామున నంద్యాలలో అరెస్ట్ చేసి రాజమండ్రి సెంట్రల్ జైలుకు తరలించారు. దీని తరువాత పవన్ కల్యాణ్ జైలులో చంద్రబాబును పరామర్శించి రావడం ఏపీ రాజకీయాలలో మలుపుకు బీజం పడిందని రాజకీయ విశ్లేషకులు చెబుతుంటారు. దీని తరువాత 2024 ఎన్నికలలో కలసి పోటీచేస్తామని పవన్ ప్రకటించారు. తమతోపాటు బీజేపీ కూడా కలిసి వస్తుందని ప్రకటించారు.

## వలంటీర్లపై విమర్శలు...

ఎన్నికల ప్రచారాన్ని రక్తి కట్టించడంలోనూ పవన్ కల్యాణ్ కీలకంగా వ్యవహరించారనేది రాజకీయ విశ్లేషకుల మాట.

జనవాణి కార్యక్రమం కోసం వైజాగ్‌కు వెళ్ళిన పవన్‌ను పోలీసులు హెూటల్ గదికే పరిమితం చేయడం, ఏపీలో మహిళల మిస్సింగ్‌కు వలంటీర్లే కారణమనే అర్థం వచ్చేలా ఆయన చేసిన ప్రసంగం తీవ్ర సంచలనంగా మారింది.

అలాగే తనపై వ్యక్తిగతంగా విమర్శలు చేసేవారికి చెప్పులు చూపించి మరో సంచలనానికి కారణమయ్యారు పవన్ కల్యాణ్. కూటమి ఏర్పడిన తరువాత అంతర్గతంగా ఎదురయ్యే సమస్యలు ఎక్కడా బయట పడకుండా పవన్ కల్యాణ్ జాగ్రత్త వహించారు. ఇప్పుడాయన అసెంబ్లీలో సరికొత్త ప్రయాణానికి సిద్ధమవుతున్నారు. ఎంత సుదీర్ఘమైన ప్రయాణమైనా సరే ఒక్క అడుగుతోనే ప్రారంభమవుతుందని చెప్పే పవన్ ఇప్పుడా ప్రయాణంలో ఓ మజిలీని చేరారు. కానీ ఆయన ప్రయాణం ఇంకా మిగిలే ఉంది.

# ఈ వారం ఓటీటీ, థియేటర్ రిలీజ్‌లు

ప్రతి శుక్రవారం థియేటర్స్ లో కొత్త సినిమాలు సందడి చేస్తుంటాయి. కొత్త సినిమాలతో పాటు ఓటీటీలోనూ సినిమాలు రిలీజ్ అవుతూ ప్రేక్షకులను అలరిస్తున్నాయి. ప్రతి వారం పదుల సంఖ్యలో సినిమాలు ఓటీటీలో రిలీజ్ అవుతూ ప్రేక్షకులను అలరిస్తున్నాయి. ఇక ఈ వారం థియేటర్స్ లో క్రేజే మూవీస్ రిలీజ్ కానున్నాయి. శర్వానంద్ హీరోగా నటిస్తున్న మనమే సినిమా ఈ వారం ప్రేక్షకుల ముందుకు రానుంది. శ్రీరామ్ ఆదిత్య దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమాలో కృతిశెట్టి హీరోయిన్ గా నటించింది. హీరో శర్వానంద్ కు కృతి శెట్టికి ఈ సినిమా చాలా ఇంపార్టెంట్.. ఈఇద్దరూ చాలా కాలంగా ఫ్లాప్స్ తో సతమతం అవుతున్నారు. ఈ సినిమా ఈ నెల 7న విడుదల కన్నది.

అలాగే సత్యరాజ్, వసంత్ రవి కీలక పాత్రల్లో గుహన్ సెన్నియ్యప్పన్ దర్శకత్వంలో వస్తున్న వెపన్ సినిమా కూడా ఈ నెల 7న విడుదల కానుంది. పాయల్ రాజ్‌పుత్ పోలీసు పాత్రలో నటించిన రక్షణ మూవీ కూడా అదే రోజు అంటే జూన్ 7న రిలీజ్ అవుతుంది. వీటితోపాటు ఓటీటీలో సూపర్ హిట్ సినిమాలు అదిరిపోయే వెబ్ సిరీస్ లు రిలీజ్ కానున్నాయి.

**మనమే**

యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో శర్వానంద్ ఈ సారి మంచి హిట్ కొట్టేందుకు సిద్ధమయ్యాడు. ఇందులో భాగంగానే శ్రీరామ్ ఆదిత్య దర్శకత్వంలో 'మనమే' మూవీ చేస్తున్నాడు. ఇందులో కృతి శెట్టి హీరోయిన్‌గా నటిస్తుంది. మంచి అంచనాలతో తెరకెక్కుతోన్న ఈ సినిమా గ్రాండ్ లెవెల్లో జూన్ 7న రిలీజ్ కానుంది. అయితే, ఫీల్ గుడ్ మూవీగా 'మనమే' ఉండనున్నది. వైవిధ్యమైన కథలతో అలరించే కథానాయకుడు శర్వానంద్. ఆయన నుంచి సినిమా వచ్చి చాలా కాలమే అయింది. శ్రీరామ్ ఆదిత్య దర్శకత్వంలో శర్వా నటించిన తాజా చిత్రం 'మనమే'. మాస్టర్ విక్రమ్ ఆదిత్య ముఖ్య పాత్ర పోషించారు. ఈ సినిమా ఈ నెల 7న థియేటర్లలోకి రానుంది. మనలో చాలా మందికి కనెక్ట్ అయ్యే కథతో రూపొందించిన చిత్రమని, కొత్తదనమున్న స్టోరీ, ఫ్రెష్ స్క్రిప్ట్ అని టాక్?. ఇదొక మ్యూజికల్ ఫిల్మ్ అని నమ్మకంగా చెప్పగలనని శర్వానంద్ అంటున్నారు. కుటుంబంతో కలిసి ఈ చిత్రానికి వెళ్తే మూడు తరాల వాళ్లు ఈ కథతో కనెక్ట్ అవుతారని అంటున్నారు.

**వెపన్**

గుహన్ సెన్నియ్యప్పన్ రూపొందించిన లేటెస్ట్ చిత్రం 'వెపన్'. సత్యరాజ్, వసంత్ రవి కీలక పాత్రల్లో నటిస్తుండగా.. తాన్యా హెూప్, రాజీవ్ మేనన్ తదితరులు ఈ సినిమాలో కీలక పాత్రలు పోషించారు. ఈ చిత్రం హాలీవుడ్ డీసీ, మార్వెల్ తరహాలో ఉంటుందని దర్శకుడు ఇటీవల తెలిపాడు. ఈ చిత్రం జూన్ 7న ప్రేక్షకుల ముందుకు రానుంది.

ఇక, సూపర్ హ్యూమన్ కథగా 'వెపన్' రానున్నది. సత్యరాజ్, వసంత్ రవి కీలక పాత్రల్లో గుహన్ సెన్నియ్యప్పన్ రూపొందించిన చిత్రం 'వెపన్'. తాన్యా హెూప్, రాజీవ్ మేనన్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. 'ఇదొక విభిన్నమైన కథతో తెరకెక్కిన చిత్రం. దర్శకుడు గుహన్ సరికొత్త విజన్‌తో దీన్ని ఆవిష్కరించారు. డీసీ, మార్వెల్ తరహాలో సూపర్ హ్యూమన్ కాన్సెప్ట్‌తో ఈ చిత్రం తెరకెక్కిస్తున్నాం. దీంట్లో అద్భుతమైన యాక్షన్ సీక్వెన్స్‌లు ఉన్నాయి' అని చిత్ర బృందం చెబుతోంది. జూన్ 7న ఈ మూవీ ప్రేక్షకుల ముందుకు రానుంది.


**క్రైమ్ ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్‌తో పాయల్**

పాయల్ రాజ్‌పుత్ పోలీసు పాత్రలో నటించిన క్రైమ్ థ్రిల్లర్ 'రక్షణ'. ప్రణదీప్ ఠాకూర్ స్వీయ దర్శకత్వంలో నిర్మించారు. రోషన్, మానస్ ముఖ్య పాత్రలు పోషించారు. ఈ సినిమా జూన్ 7న థియేటర్లలోకి రానుంది. 'ఒక పోలీసు ఆఫీసర్ జీవితంలో జరిగిన ఘటనను స్ఫూర్తిగా తీసుకొని తెరకెక్కించిన క్రైమ్ ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ ఇది. ఇందులో పాయల్ శక్తిమంతమైన పోలీసుగా మునుపెన్నడూ చూడని విధంగా కనిపించనుంది' అని చిత్ర బృందం తెలిపింది.



**రక్షణ**

కొత్త కొత్త పాత్రలతో ప్రేక్షకులను ఎంతగానో అలరిస్తున్న పాయల్ రాజ్ పుత్.. రొమాంటిక్ సీన్లతో సినీ ప్రియుల్ని ఆకట్టుకుంటుంది. అయితే ఇప్పటి వరకు చేయని పాత్రలో పాయల్ కొత్త సినిమాతో వస్తోంది. ఆమె నటిస్తున్న కొత్త సినిమా 'రక్షణ'. ఇందులో పాయల్ రాజ్‌పుత్ పోలీసు పాత్రలో నటిస్తుంది. ప్రణదీప్ ఠాకూర్ స్వీయ దర్శకత్వంలో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఇప్పటికే ఈ మూవీ నుంచి విడుదలైన ట్రైలర్ సినిమాపై మంచి అంచనాలు పెంచేసిన సంగతి తెలిసిందే. ఈ సినిమా జూన్ 7న ప్రేక్షకుల ముందుకు రానుంది.




**సత్యభామ**

పెళ్లైన తర్వాత సినిమాలకు బ్రేక్ ఇచ్చిన కాజల్ అగర్వాల్.. ఇప్పుడిప్పుడే మళ్లీ పుంజుకుంటుంది. సెకండ్ ఇన్నింగ్స్‌లో పలు సినిమాలలో నటిస్తూ అభిమానులను ఆకట్టుకుంటోంది. ఇందులో భాగంగానే ఇప్పుడొక లేడీ ఓరియేంటెడ్ మూవీ చేస్తోంది. కాజల్ ప్రధాన పాత్రలో తెరకెక్కుతోన్న కొత్త చిత్రం 'సత్యభామ'. ప్రముఖ డైరెక్టర్ సుమన్ చిక్కాల ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ సినిమా జూన్ 7న గ్రాండ్‌గా రిలీజ్ కానుంది. ఇందులో కాజల్ అగర్వాల్ పవర్ ఫుల్ పోలీస్ ఆఫీసర్ పాత్రలో నటిస్తోంది.

**లవ్ మౌళి**

టాలీవుడ్ యంగ్ నటుడు నవదీప్ హీరోగా నటిస్తోన్న కొత్త సినిమా 'లవ్ మౌళి. అవనీంద్ర దర్శకత్వంలో తెరకెక్కుతోన్న ఈ సినిమాలో పంఖురి గిద్వానీ, భావన సాగి హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఈ చిత్రం జూన్ 7న ప్రేక్షకుల ముందుకు రానుంది.

**బూమర్ అంకుల్ ఓటీటీ రిలీజ్ డేట్**

కమెడియన్ యోగి బాబు లీడ్ రోల్లో నటించిన మూవీ బూమర్ అంకుల్. ఈ సినిమా మార్చి 29న థియేటర్లలో రిలీజ్ కాగా.. ఇప్పుడు రెండు నెలల తర్వాత ఓటీటీలోకి వస్తోంది. ఈ తమిళ కామెడీ మూవీ ఇప్పుడు ఆహా తమిళ్ ఓటీటీలో అడుగుపెడుతోంది. ఈ సినిమాను స్వదీస్ ఎమ్మెస్ డైరెక్ట్ చేశాడు. బూమర్ అంకుల్ ఓ తమిళ కామెడీ మూవీ. ఈ సినిమా శుక్రవారం (జూన్ 7) నుంచి ఆహా తమిళ్ ఓటీటీలో స్ట్రీమింగ్ కు వస్తోంది. ఈ విషయాన్ని సదరు ఓటీటీయే తమ సోషల్ మీడియా ద్వారా అనౌన్స్ చేసింది. "తోజర్‌గాలే (కామ్రేడ్స్) అసెంబుల్.. బూమర్ అంకుల్ ఆహా తమిళ్ లో జూన్ 7 నుంచి" అనే క్యాప్షన్ తో ఈ విషయాన్ని వెల్లడించింది. తమిళంలోనే ఈ సినిమా అందుబాటులో ఉండనుంది.

**బూమర్ అంకుల్ మూవీ**

బూమర్ అంకుల్ మూవీ కామెడీతోపాటు మంచి థ్రిల్ పంచుతుంది. ఈ సినిమా మొత్తం నేసమ్ (యోగి బాబు), అతని విదేశీ భార్య అమీ చుట్టూ తిరుగుతుంది. ఆమెతో విడాకుల ఒప్పందాన్ని ఫైనలైజ్ చేయడం కోసం అతడు తన పూర్వీకులు వదిలి వెళ్లిన ఇంటికి వెళ్తాడు. అయితే అతనితోపాటు అక్కడి వెళ్లిన అమీ మాత్రం మరో మిషన్ పై ఉంటుంది. నేసమ్ తండ్రి చేసిన శాస్త్రీయ ప్రయోగాల గుట్టు తెలుసుకునే ప్రయత్నంలో భాగంగా ఆమె అక్కడికి వెళ్తుంది. వీళ్లతోపాటు ఒకప్పుడు అక్కడ పని చేసిన వాళ్లు కూడా మరో ఎజెండాతో అక్కడికి వెళ్తారు. ఆ ఇంట్లో వాళ్లకు ఎలాంటి పరిస్థితులు ఎదురవుతాయన్నదే ఈ సినిమా స్టోరీ. ఈ మూవీలో యోగిబాబుతోపాటు ఒవియా, సతీష్ మోషన్, రోబో శంకర్ లాంటి వాళ్లు నటించారు.

ఓటీటీలో సినిమాలు

నెట్‌ఫ్లిక్స్

1. షూటింగ్ స్టార్స్ జూన్ 03
2. హిట్లర్ అండ్ నాజీస్ జూన్ 05
3. హౌటూ రాబ్ ఎ బ్యాంక్ జూన్ 054. బడేమియా ఛోటేమియా- జూన్ 06
5. స్వీట్ టూత్ జూన్ 06
6. హిట్ మ్యాన్- జూన్ 07
7. పర్‌ఫెక్ట్ మ్యాచ్- 2 జూన్ 07



అమెజాన్ ప్రైమ్

8. మైదాన్ జూన్ 05

డిస్నీహాట్‌స్టార్‌జి

9. గునాహ్ జూన్ 05
10. క్లిప్ప్‌డ్- జూన్ 04
11. స్టార్‌వార్స్: ది ఎకోలైట్ జూన్ 04
12. ది లెజెండ్ ఆఫ్ హనుమాన్ %-% జూన్ 05

ఆహా

13. బూమర్ అంకుల్ %-% జూన్07

సోనీలివ్‌జి

14. గుల్లక్ %-% జూన్ 07
15. వర్షన్గల్కు శేషం- జూన్ 07

జియో సినిమా


16. బ్లాక్ అవుట్ %-% జూన్ 07

బుక్ మై షో

17. ఎబిగైల్ జూన్ 07

# ఆయన గాన గంధర్వుడే



ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం... ఎంతమంది సింగర్స్ ఉన్నా ఆయన స్థానాన్ని ఎవరూ తీసుకోలేదు. అది ఎవరి వల్ల కాదు. ఇప్పటికీ ఆయన లేకపోయినా ఆయన అందించిన పాటలు మాత్రం ఎన్నేళ్లయిన మనతోనే ఉంటాయని ఫ్యాన్స్ అంటుంటారు. బాలసుబ్రహ్మణ్యం మృతిని ఇంకా చాలామంది యాక్సెప్ట్ చేయలేకపోతున్నారు. 5 దశాబ్దాల్లో 16 భాషల్లో 40 వేలకు పైగా పాటలు పాడిన ఈ లెజెండ్ పుట్టినరోజు నేడు. జూన్ 4న బాలసుబ్రహ్మణ్యం జయంతి సందర్భంగా ఆయనను మరోసారి గుర్తుచేసుకుంటున్నారు ఫ్యాన్స్. ఈ లెజెండరీ సింగర్ గురించి ఎక్కువగా తెలియని విషయాలపై ఓ లుక్కేయండి.

## రఫీకి పెద్ద ఫ్యాన్..

ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం లేకుండా మ్యూజిక్ లేదు అంటుంటారు ఆయన ఫ్యాన్స్. అలాంటిది ఆయన అసలు మ్యూజిక్ ఇండస్ట్రీలో అడుగుపెట్టాలని అనుకోలేదట. ఆయన ఎప్పుడూ ఇంజనీర్ అవ్వాలని కలలు కనేవారని, గెజెటెడ్ ఆఫీసర్‌గా కూడా పనిచేశానని ఒక సందర్భంలో ఆయనే స్వయంగా తెలిపారు కూడా. ఆఫీసర్‌గా పనిచేస్తున్న సమయంలో ఆయనకు రూ. 250 జీతంతో పాటు జీప్, డ్రైవర్ లాంటి సౌకర్యాలు కూడా ఉండేవని చెప్పుకొచ్చారు. యూత్‌గా ఉన్నప్పుడు మహమ్మద్ రఫీకి పెద్ద ఫ్యాన్ అని పలు సందర్భాల్లో బయటపెట్టారు బాలు. ఆయనకంటే పెద్ద రఫీ ఫ్యాన్ అసలు ఉండడని స్టేట్‌మెంట్ కూడా ఇచ్చారు. కేవలం రఫీ గొంతు వినే అసలు సీన్ ఏంటి అని చెప్పేయొచ్చు అంటూ మహమ్మద్ రఫీపై అభిమానాన్ని చాటుకున్నారు.



## అన్ని అలవాట్లు ఉన్నాయి..

కాలేజ్‌లో ఉన్న సమయంలో తను పాటలు బాగా పాడేవారని, అందుకే తన కుటుంబ సభ్యులు కూడా ఈ విషయంలో తనను బాగా ప్రోత్సహించేవారని బాలసుబ్రహ్మణ్యం తెలిపారు. అయితే, ఆయన మాత్రం ఎప్పుడూ సింగర్ అవ్వాలని అనుకోలేదట. అంతే కాకుండా సింగర్‌గా ఆయన లైఫ్‌స్టైల్ గురించి పలుమార్లు మాట్లాడారు. "నాకు సింగింగ్ అనేది చాలా ముఖ్యం. ఆ విషయంలో నేను చాలా ప్యాషన్‌తో ఉంటాను. అలా అని నేను మునిలాగా ఉండాలని అనుకోవడం లేదు. నాకు నా జీవితం అంటే చాలా ఇష్టం. కుదిరితే అసలు చనిపోద్దని కూడా అనుకుంటున్నాను. నేను చాలా క్రమశిక్షణతో ఉండే ఇతర సింగర్స్‌లాగా కాదు. నేను 35 ఏళ్ల పాటు స్మోక్ చేశారని, అప్పుడప్పుడు డ్రింకింగ్ కూడా చేసేవాడిని" అని బయటపెట్టారు బాలు.



## సంగీతం తెలియదు..

"నాకు మ్యూజిక్ తెలియదు. స్వరాల గురించి నేను రాసుకుంటూ వాటి గురించి లెక్కలు వేసుకుంటూ నేర్చుకుంటాను. 50 ఏళ్ల పాటు నాకు అస్సలు అర్థం కాని క్లాసికల్ పాటలను



నాతో పాడించారు. చిన్నపిల్లలు చాలా బాగా ట్రైనింగ్ తీసుకొని నా ముందు వచ్చి పాడతారు. అసలు వాళ్లను నేను జడ్జ్ చేయడం కూడా కరెక్ట్ కాదని నేను అనుకుంటాను. ఒక్కొక్కసారి వాళ్లు ఏ రాగంలో పాడుతున్నారని వాళ్లనే అడిగి తెలుసుకుంటాను" అని తెలిపారు బాలసుబ్రహ్మణ్యం. కొన్ని పాటలు తాను పాడలేను అనే భయంతో వాటిని రిజెక్ట్ చేసేవారట. ఒకసారి తనకు వచ్చిన ఆరోగ్య సమస్య వల్ల నెలరోజుల పాటు పాడలేకపోయారట బాలు. ఫైనల్‌గా సర్జరీ చేయించుకుందాం అనుకున్న సమయంలో లతా మంగేష్కర్ తనకు వద్దని చెప్పారని బయటపెట్టారు. మొత్తానికి ఆ సర్జరీ బాగా జరిగి మళ్లీ బాలు ఆయన పాటలతో ప్రేక్షకులను అలరించారు.

సూర్య చిత్ర

www.suryaa.com

శుక్రవారం 7 జూన్2024

ఈ వారం సూర్యచిత్ర కథానాయిక

# "సత్యభామ" లాంటి ఎమోషనల్ యాక్షన్ మూవీ నేను ఇప్పటిదాకా చేయలేదు



**రెండు దశాబ్దాల కెరీర్ లో స్టార్ హీరోలకు జంటగా ఎన్నో సక్సెస్ ఫుల్ సినిమాలు చేసింది స్టార్ హీరోయిన్ కాజల్ అగర్వాల్. సౌత్ ఇండస్ట్రీతో పాటు హిందీలోనూ నటించి పేరు తెచ్చుకుంది. 60 సినిమాల్లో వైవిధ్యమైన క్యారెక్టర్స్ తో నటించి 'క్వీన్ ఆఫ్ మాసెస్' గా ప్రేక్షకుల అభిమానం పొందిన కాజల్...ప్రస్తుతం సెకండ్ ఇన్నింగ్స్ లాంటి కెరీర్ ను మొదలుపెట్టింది. పవర్ ఫుల్ పోలీస్ ఆఫీసర్ క్యారెక్టర్ లో "సత్యభామ"గా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈ చిత్రంలో నవీన్ చంద్ర అమరేందర్ అనే కీలక పాత్రను పోషించారు. అవురమ్ ఆర్ట్స్ పతాకంపై బాబీ తిక్క, శ్రీనివాసరావు తక్కలపల్లి నిర్మిస్తున్నారు. "మేజర్" చిత్ర దర్శకుడు శశికిరణ్ తిక్క సమర్పకులుగా వ్యవహరిస్తూ స్క్రీన్ ప్లే అందించారు. క్రైమ్ థ్రిల్లర్ కథతో దర్శకుడు సుమన్ చిక్కాల రూపొందించారు. ఈ నెల 7న "సత్యభామ" సినిమా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు వస్తోంది. ఇంటర్వ్యూలో సినిమా హైలైట్స్ తో పాటు తన కెరీర్ విశేషాలు తెలిపింది కాజల్ అగర్వాల్.**

"సత్యభామ" మూవీ నా పర్సనల్ లైఫ్ తోనూ రిలేట్ చేసుకోవచ్చు. ఈ చిత్రంలో నా క్యారెక్టర్ లా ..నిజ జీవితంలో నేనూ సమాజంలో ఏదైనా జరిగితే స్పందిస్తుంటా. బయటకు వచ్చి ర్యాలీలు చేయకున్నా..ఆ ఘటన గురించి ఆలోచనలు వస్తూనే ఉంటాయి. డిస్ట్రబ్ చేస్తుంటాయి. అందరిలాగే సొసైటీలో జరిగేవాటి గురించి నాకూ కొన్ని వ్యక్తిగతమైన అభిప్రాయాలు ఉంటాయి.

నేను ఇప్పటివరకు ఎన్నో క్యారెక్టర్స్ చేశానుగానీ సత్యభామ సినిమా లాంటి ఎమోషనల్ మూవీ చేయడం ఇదే తొలిసారి. ఇందులో యాక్షన్ పార్ట్ కూడా చేశాను. ఈ చిత్రంలో నటిస్తుంటే ఇప్పటిదాకా ఫీల్ కాని కొన్ని ఎమోషన్స్ అనుభూతిచెందాను. అవన్నీ మీకూ రియలిస్టిక్‌గా అనిపిస్తాయి.

నన్ను చాలాకాలం టాలీవుడ్ చందమామ అని పిలిచేవారు. ఇప్పుడు సత్యభామ అని పిలిచినా సంతోషిస్తాను. నాకు రెండూ కావాలి. చందమామ బ్యూటిఫుల్ నేమ్, సత్యభామ పవర్ ఫుల్ నేమ్. నాకు రెండూ ఇష్టమే. ఈ కథ చెప్పినప్పుడు ఇన్ స్టంట్‌గా ఓకే చెప్పాను. అంతలా నచ్చిందీ స్టోరి.

శశికిరణ్ మంచి డైరెక్టర్. ఆయన సినిమాలు చూశాను. ఈ సినిమాకు డైరెక్షన్ ఎందుకు చేయడం లేదని శశిని అడిగాను. ఆయన తను ఈ మూవీకి స్క్రీన్ ప్లే ఇస్తూ ప్రెజెంటర్ గా ఉంటున్నానని చెప్పారు. మనం ఎప్పుడూ ఒకే పనిచేయనక్కర్లేదు. డిఫరెంట్ జాబ్స్ ఎక్స్ ప్లోర్ చేయాలి. శశి తీసుకున్న నిర్ణయాన్ని గౌరవించా. ఆయన ఈ ప్రాజెక్ట్ ను అన్ని విధాలా బాగా వచ్చేలా చూసుకున్నారు.

దర్శకుడు సుమన్ చిక్కాల ఫస్ట్ టైమ్ డైరెక్షన్ చేస్తున్నా.. ఎంతో కన్విక్షన్ తో వర్క్ చేశారు. ఆయనకు చాలా క్లారిటీ ఉంది. తను అనుకున్న స్క్రిప్ట్ అనుకున్నట్లు రూపొందించాడు. సుమన్ చిక్కాలతో వర్క్ చేయడం హ్యాపీగా ఉంది. మా ప్రొడ్యూసర్స్ కొత్త వాళ్లైనా తమ ఫస్ట్ మూవీని ఓ బేబిని చూసుకున్నట్లు చూసుకున్నారు. ప్రతి రోజూ సెట్ లో ఉంటూ అన్ని విషయాల్లో ఇన్వాల్వ్ అయ్యేవారు. తొలి సినిమాను ఎంతో జాగ్రత్తగా ప్రొడ్యూస్ చేశారు. ఈ టీమ్‌తో నాకు మంచి వర్కింగ్ ఎక్స్‌పీరియన్స్ దక్కింది. అందుకే అవురమ్ ఆర్ట్స్ నా సొంత బ్యానర్ అని చెప్పా.

> నేను నా వ్యక్తిగతమైన లైఫ్‌ను కెరీర్‌ను బ్యాలెన్స్ చేసుకుంటున్నాను. ఇది కష్టమైన పనే. కానీ నటన అంటే ప్యాషన్ కాబట్టి కష్టమైన ఇష్టంగా చేసుకుంటూ వస్తున్నా. ఈ జర్నీలో మా వారి సపోర్ట్, నా ఫ్యామిలీ సపోర్ట్ ఎంతో ఉంది. సౌత్ నాతో పాటు సమంత, రాశీ ఖన్నా మా ఆయనకు ఫేవరేట్ హీరోయిన్స్.

గతంలో జిల్లా సినిమాలో పోలీస్ గెటప్ లో కనిపించా. అయితే అది సీరియస్ నెస్ ఉన్న రోల్ కాదు. సత్యభామలో మాత్రం ఎమోషన్, యాక్షన్ ఉన్న పవర్ ఫుల్ పోలీస్ ఆఫీసర్ గా కనిపిస్తా. పోలీస్ రోల్స్ గతంలో ఎంతోమంది హీరోయిన్స్ చేసి ఉంటారు. కానీ ఇది నాకు కొత్త. నా తరహాలో పర్ఫార్మ్ చేశాను. మీకు నచ్చుతుందనే ఆశిస్తున్నా.

యూత్, బెట్టింగ్‌తో పాటు ఓ రిలీజియన్ గురించి సత్యభామలోకీ పాయింట్స్ ఉంటాయి. అయితే ఏ మతా నికి పాజిటివ్ గా నెగిటివ్ గా ఏదీ చెప్పడం లేదు. జస్ట్ ఆ అంశం కథలో ఉంటుంది అంతే. మీరు ట్రైలర్ చూసిన దాని కంటే ఎన్నో ట్విస్ట్ లు, టర్న్లు మూవీలో ఉంటాయి. అవన్నీ మూవీలో చూసి మీ రెస్పాన్స్‌కు చెబుతారని కోరుకుంటున్నా.

సత్యభామలో యాక్షన్ సీక్వె న్సుల కోసం ఎంతో కష్టపడ్డా. ఆ ఫైట్స్ అన్నీ రియలిస్టిక్ గా ఉంటాయి. నేను రామ్ చరణ్ లా వంద మందిని కొడితే ప్రేక్షకులు నమ్మరు. నా ఇమేజ్ కు ప్రేక్షకులు ఇష్టపడేలా స్టంట్స్ ఉంటాయి. సుబ్బు యాక్షన్ సీక్వెన్సులు కొరియోగ్రాఫ్ చేశారు.



మ్యూజిక్ డైరెక్టర్ శ్రీచరణ్ పాకాల తన బెస్ట్ ఎఫర్ట్స్ సత్యభామ కోసం పెట్టాడు. మా ఇద్దరికీ రాక్ మ్యూజిక్ అంటే ఇష్టం. మేము ఆ పాటల గురించి, మ్యూజిక్ గురించి మాట్లాడుకునేవాళ్లం.

పెళ్లయ్యాక ఒక హీరోయిన్ కెరీర్ ఎందుకు మారాలో అర్థం కాదు. అందరికీ పర్సనల్ లైఫ్ ఉంది. అలాగే హీరోయిన్స్ కు కూడా. గతంలో పెళ్లయ్యాక హీరోయిన్స్ కు అవకాశాలు తగ్గుయోమో..ఇప్పుడు ట్రెండ్ మారింది. పెళ్లయ్యాక ఎంతోమంది హీరోయిన్స్ అంతకముందు కంటే బిజీగా సినిమాలు చేస్తున్నారు.

నేను నా వ్యక్తిగతమైన లైఫ్ ను కెరీర్ ను బ్యాలెన్స్ చేసుకుంటున్నాను. ఇది కష్టమైన పనే. కానీ నటన అంటే ప్యాషన్ కాబట్టి కష్టమైన ఇష్టంగా చేసుకుంటూ వస్తున్నా. ఈ జర్నీలో మా వారి సపోర్ట్, నా ఫ్యామిలీ సపోర్ట్ ఎంతో ఉంది. సౌత్ లో నాతో పాటు సమంత, రాశీ ఖన్నా మా ఆయనకు ఫేవరేట్ హీరోయిన్స్.

భారతీయుడు 2 సినిమా రిలీజ్ కోసం ఎగ్జైటెడ్ గా వెయిట్ చేస్తున్నా. భారతీయుడు 3లో నా క్యారెక్టర్ ఉంటుంది. ఈ సినిమాలో నేను చాలా కొత్తగా డిఫరెంట్ రోల్ లో కనిపిస్తా.

వైవిధ్యమైన మూవీస్ చేస్తూ నటిగా మంచి పేరు తెచ్చుకోవాలని ఉంది. కొత్త దర్శకులతోనూ పనిచేస్తా. అప్పుడే ఇండస్ట్రీ బాగుంటుంది. ఏ రంగంలోనైనా కొత్త వారిని ఎంకరేజ్ చేయాలి. ప్రస్తుతం రెండు కొత్త సినిమాలు సైన్ చేశా. వాటి డీటెయిల్స్ ప్రొడక్షన్ కంపెనీస్ అనౌన్స్ చేస్తాయి.

# దసరా పోటీ: ఎన్టీఆర్ వర్సెస్ రజనీ–రానా





అక్టోబర్‌లో దసరా కానుకగా ఈ చిత్రాన్ని పెద్ద ఎత్తున ప్రేక్షకుల ముందుకు తీసుకువస్తామని వెట్టయాన్ టీమ్ ఇదివరకే ప్రకటించింది. సూపర్‌స్టార్ రజనీకాంత్ లాల్ సలామ్ తర్వాత వరుస చిత్రాలతో బిజీగా ఉన్నారు. ఆయన తదుపరి విడుదల జై భీమ్ ఫేమ్ టిజె జ్ఞానవేల్ దర్శకత్వం వహించిన వేట్టయాన్. ఈ చిత్రంలో అమితాబ్ బచ్చన్, ఫహద్ ఫాసిల్, రానా దగ్గుబాటి, మంజు వారియర్, దుషార విజయన్, రితికా సింగ్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. భారీ తారాగణం సినిమాపై క్రేజ్ రావడానికి ఒక కారణం కాగా జాతీయ అవార్డు సినిమాను అందించిన జ్ఞానవేల్ ప్రతిభపైనా గురి మరో కారణం. అక్టోబర్‌లో దసరా కానుకగా ఈ చిత్రాన్ని పెద్ద ఎత్తున ప్రేక్షకుల ముందుకు తీసుకువస్తామని వెట్టయాన్ టీమ్ ఇదివరకే ప్రకటించింది. ఇప్పుడు రజనీకాంత్ స్వయంగా వెట్టయన్ అక్టోబర్ 10న విడుదల చేయనున్నట్టు వెల్లడించారు. ప్రస్తుతం హిమాలయాల్లో ఆధ్యాత్మిక యాత్రలో ఉన్న రజనీ ఓ సంభాషణలో ఈ కమర్షియల్ ఎంటర్‌టైనర్ విడుదల తేదీని వెల్లడించారు. వేట్టైయాన్ కోసం తన పోర్షన్స్ పూర్తి చేశానని, పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయని రజనీ తెలిపారు. ఆసక్తికరంగా ఎన్టీఆర్– కొరటాల శివల కాంబినేషన్‌లో రూపొందు తున్న భారీ పాన్ ఇండియన్ యాక్షన్ డ్రామా దేవర: పార్ట్  కూడా అదే తేదీన విడుదలకు సిద్ధమవుతోంది. దేవరలో భారీ యాక్షన్ తో పాటు విఎఫ్ఎక్స్‌కి అధిక స్కోప్ ఉంది. ఎన్టీఆర్ – కొరటాల కాంబినేషన్ లో ఇది రెండో సినిమా కాబట్టి టాలీవుడ్‌లో అత్యంత ఆసక్తి నెలకొంది. తారక్ కెరీర్‌లోనే భారీ చిత్రం కావ డంతో దీనిని అత్యంత భారీగా పాన్ ఇండియా ఆడియెన్ కి రీచ్ అయ్యేలా విడుదల చేయాలనేది ప్లాన్. అయితే ఒకే రోజు ఇద్దరు అగ్ర హీరోల సినిమాలు విడుదలయితే అది ఓపెనింగులపై ప్రభావం చూపుతుంది. దానివల్ల రికార్డులకు కూడా గండి పడుతుంది.

## దేవర భారీ టార్గెట్..

ఎన్టీఆర్ కొరటాల శివ కాంబినేషన్ లో వస్తున్న దేవర సినిమా దసరా బరిలో అక్టోబర్ 10న రిలీజ్ లాక్ చేశారు. ఆర్‌ఆర్‌ఆర్ తర్వాత తారక్ చేస్తున్న ఈ సినిమాపై ఆకాశాన్ని అంటే అంచనాలు ఏర్పడ్డాయి. జనతా గ్యారేజ్ తో హిట్ అందుకున్న ఈ కాంబినేషన్ లో సినిమా అనగానే ఫ్యాన్స్ తో పాటు ఆడియన్స్‌లో కూడా అంచనాలు భారీగా ఉన్నాయి. కథకు తగినట్టుగా దేవర టైటిల్ ఫిక్స్ చేసే సరికి అంచనాలు డబుల్ అయ్యాయి. ఇక ప్రచార చిత్రాలుగా వదిలిన టీజర్, దేవర ముంగిట నువ్వొంత సాంగ్ కూడా హైప్ తెచ్చాయి.జస్ట్ చిన్న బేరం పెండింగ్! ట్రిపుల్ ఆర్ తో గ్లోబల్ స్టార్ గా క్రేజ్ తెచ్చుకున్న ఎన్టీఆర్ దేవర సినిమాతో ఇంటర్నేషనల్ ఆడియన్స్ ని మెప్పించాలని చూస్తున్నాడు. అందుకే సినిమా ప్రతి విషయంలో ఎన్టీఆర్ ఇన్వాల్వ్ అవుతున్నారని తెలుస్తుంది. ఇదిలా ఉంటే ఎన్టీఆర్ దేవర టార్గెట్ ఎంత అన్నది ప్రస్తుతం చర్చల్లో ఉంది. ఆర్‌ఆర్‌ఆర్ తో 1000 కోట్ల మార్క్ రీచ్ అయిన తారక్ సోలోగా ఆ టార్గెట్ రీచ్ అవుతాడా లేదా అన్నది చూడాలి. దేవర సబ్జెక్ట్ తో పాటుగా సినిమా కూడా అనుకున్న దానికన్నా బెటర్ గా వస్తుందని తెలుస్తుంది. సినిమా ఆడియన్స్‌కు కనెక్ట్ అయితే మాత్రం అనుకున్న టార్గెట్ పెద్ద కష్టమేమి కాదని అంటున్నారు. బాహుబలి రెండు భాగాలతో 2000 కోట్లు కొట్టిన ప్రభాస్ కూడా ఆ తర్వాత 600 కోట్లను మించి వసూళ్లను రాబట్టలేదు. అలాంటి ఎన్టీఆర్ దేవర తో సోలోగా 1000 కోట్లు కొడతాడా లేదా అన్నది ఆసక్తికరంగా మారింది.  పాన్ ఇండియా లెవెల్ లో తారక్ ని ఇష్టపడే ఆడియన్స్ చాలామంది ఉన్నారు. వారందరికీ దేవర చూడాలన్న ఆసక్తి కలిగిస్తే చాలు సినిమా ఎంత భారీ టార్గెట్ పెట్టుకున్నా రీచ్ అవుతుంది. దేవర ప్రమోషనల్ కంటెంట్ మీద కూడా ఫోకస్ చేస్తున్నారు మేకర్స్. అక్టోబర్ 10న రిలీజ్ అవుతున్న దేవర కోసం సెప్టెంబర్ మిడిల్ నుంచే భారీ ప్రమోషన్స్ ప్లాన్ చేస్తున్నారట. ఎలాగు ఎన్టీఆర్ హృతిక్ రోషన్ తో వార్ 2 లో నటిస్తున్నాడు కాబట్టి దేవర కి అది కూడా కలిసి వచ్చే అంశమే అని చెప్పొచ్చు. మరి ఎన్.టి.ఆర్ దేవర ఫైనల్ టార్గెట్ రీచ్ అవుతుందా అనుకున్నట్టుగా 1000 కోట్ల మార్క్ టచ్ చేస్తుందా అన్నది సినిమా వస్తేనే గాని చెప్పగలం.

## దేవర.. అక్కడ ఎంత బిజినెస్ చేసిందంటే..

యంగ్ టైగర్ ఎన్టీఆర్ కి కర్ణాటకలో మంచి ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంది. తారక్ తల్లిగారిది కర్ణాటక ప్రాంతం కావడంతో జూనియర్ ఎన్టీఆర్ ని కూడా అక్కడి ప్రజలు మావాడు అని అనుకుంటారు. అందుకే ఆయనపై కన్నడనాట ప్రత్యేకమైన అభిమానం ఉంటుంది. ప్రశాంత్ నీల్ తో తారక్ జతకట్టాక అతని మాస్ ఫాలోయింగ్ మరింత పెరిగింది. ఇది ప్రస్తుతం జూనియర్ ఎన్టీఆర్ చేస్తోన్న దేవర మూవీ బిజినెస్ విషయంలో స్పష్టంగా కనిపిస్తోంది.కొరటాల శివ దర్శకత్వంలో భారీ యాక్షన్ ప్యాక్డ్ మూవీగా దేవర సిద్ధం అవుతోంది. ఈ సినిమాతో సోలోగా పాన్ ఇండియా లెవల్ లో తనకంటూ మార్కెట్ క్రియేట్ చేసుకోవాలని తారక్ భావిస్తున్నాడు. అక్టోబర్ 10న రిలీజ్ కాబోయే ఈ సినిమాకి సంబందించిన బిజినెస్ డీల్స్ ఆల్ మోస్ట్ క్లోజ్ అయినట్లు తెలుస్తోంది. ఆర్‌ఆర్‌ఆర్ తర్వాత తారక్ బ్రాండ్ ఇమేజ్, మార్కెట్ విపరీతంగా పెరిగింది. అందుకు తగ్గట్లుగానే దేవర మూవీపైన బిజినెస్ జరిగింది.కర్ణాటకలో దేవర మూవీపైన 16 కోట్ల బిజినెస్ డీల్ జరిగిందంట. ఇది ఎన్టీఆర్ కెరియర్ లోనే కన్నడనాట హైయెస్ట్ డీల్ అనే మాట వినిపిస్తోంది. అడ్వాన్స్ బేసిస్‌లో ఈ డీల్ మాట్లాడుకున్నట్లు తెలుస్తోంది. కన్నడ, తెలుగు వెర్షన్స్ రెండు కూడా కర్ణాటకలో రిలీజ్ కానున్నాయంట. రాయలసీమ, తెలంగాణ బోర్డర్ కర్ణాటక జిల్లాలలో తెలుగు వెర్షన్ లో దేవర మూవీ రిలీజ్ కావొచ్చు. మిగిలిన చోట్ల కన్నడ వెర్షన్ ని రిలీజ్ చేసే అవకాశం ఉందంట. ఇక ఈ సినిమాకి కన్నడంలో డబ్బింగ్ కూడా తారక్ చెప్పనున్నట్లు టాక్ వినిపిస్తోంది. అదే జరిగితే దేవర సినిమాని మరింతగా అక్కడి ఆడియన్స్ ఓన్ చేసుకునే ఛాన్స్ ఉంటుంది. దేవర మూవీ కర్ణాటకలో సాలిడ్ కలెక్షన్స్ సాధిస్తే తరువాత తారక్ నుంచి రాబోయే వార్ 2, ప్రశాంత్ నీల్ చిత్రాలు కూడా భారీ బిజినెస్ చేసే అవకాశం ఉంటుందని ట్రేడ్ పండితులు అంచనా వేస్తున్నారు. జూనియర్ ఎన్టీఆర్ మాస్ ఇమేజ్ తో దేవర సినిమాకి భారీ ఓపెనింగ్స్ రావడం గ్యారెంటీ అనే మాట వినిపిస్తోంది. అనిరుద్ రవిచందర్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు. ఇప్పటికే ప్రేక్షకుల ముందుకొచ్చిన ఫియర్ సాంగ్ కి పాజిటివ్ రెస్పాన్స్ వచ్చింది. త్వరలో మరో సాంగ్ ని రిలీజ్ చేసే అవకాశం ఉందంట. దేవర మూవీ ద్వారా జాన్వీ కపూర్ తారక్ కి జోడీగా టాలీవుడ్ లోకి అడుగుపెడుతోంది.



సూర్య చిత్ర

శుక్రవారం 7జూన్ 2024

# టైగర్ రంగంలోకి దిగేది




**యంగ్ టైగర్ ఎన్టీఆర్-ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో భారీ అంచనాల మధ్య ఓ సినిమా రాబోతున్న సంగతి తెలి సిందే. ఈ సినిమాకి డాగన్ అనే టైటిల్ ని కూడా పరిశీలిస్తున్నట్లు ప్రచారం సాగుతోంది. మైత్రీ మూవీ మేకర్స్ భారీ బడ్జెట్ తో నిర్మి స్తుంది. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నట్లు తెలుస్తోంది. వాస్తవానికి నీల్ సలార్-2 పనుల్లో ఉండాలి. కానీ అనూహ్యంగా ఆప్రాజెక్ట్‌ని హోల్డ్‌లో పెట్టి యంగ్ టైగర్ చిత్రాన్ని తెరపైకి తెస్తు న్నట్లు కనిపిస్తుంది. అభిప్రాయం ఆగస్టులో సినిమా ప్రారంభో త్సవంతో పాటు రెగ్యులర్ షూటింగ్ కూడా మొదలవుతుందని తాజాగా అందుతోన్న సమాచారం.**

ఈ నేపథ్యంలో మరో ఇంట్రెస్టింగ్ అప్ డేట్ అందింది. ఈ సినిమా తొలి షెడ్యూల్ మెక్సికోలో ప్రారంభించేం దుకు సన్నాహాలు చేస్తున్నారుట. నీల్ రాసుకున్న కథకి అక్కడ బ్యాక్ డ్రాప్ అయితే బాగుంటుందని తొలి షెడ్యూల్ అక్కడ ప్లాన్ చేసుకుంటున్నట్లు లీకులం దుతున్నాయి. ఇందులో పూర్తిగా యాక్షన్ సన్నివేశాలే చిత్రీకరించను న్నారని సమాచారం. పోస్ట్ వైరల్ అలాగే మేజర్ పార్టు షూటింగ్ అంతా కూడా విదేశాల్లోనే ఉంటుందంటు న్నారు. ఆదాపు 15 దేశాల్లో ఈ సినిమా షూటింగ్ ఉంటుందని చిత్ర వర్గాల నుంచి వినిపిస్తోన్న సమాచారం. మరి ఇందులో నిజమెంతో ఖరారు కావాల్సి ఉంది. నీల్ సినిమాలంటే ఎలా ఉంటాయో చెప్పాల్సిన పనిలేదు. కజీఎఫ్ సలార్‌తో అతడి బ్యాక్ డ్రాప్ లు..స్టోరీలు ఎంతో ఇన్నోవేటివ్‌గా ఉం టాయి. సినిమా ఖర్చు కూడా అలాగే ఉంటుంది. ఇప్పటివరకూ చేసిన రెండు సినిమాలు కూడా ఇండియాలో షూట్ చేసినవే. అందుకే తారక్ ని కొత్తగా ప్రజెంట్ చేయడం కోసం ఏకంగా విదేశాల్లోనే మేజర్ పార్టు షూట్ ప్లాన్ చేస్తున్నట్లు కనిపిస్తుంది. ఇందులో తారక్‌కి జోడీగా నేషనల్ క్రష్ రష్మిక మందన్నాని ఎంపిక చేసినట్లు వార్తలొస్తున్నాయి. అదే నిజమైతే తారక్‌కి పర్ఫెక్ట్ పెయిర్‌గా చెప్పొచ్చు. హైట్..వెయిట్ అన్ని రకాలుగానూ రష్మిక మ్యాచ్ అవు తుంది. ఇప్పటికే ఈ అమ్మడు కూడా యానిమల్, పుష్పతో పాన్ ఇండియాలో ఫేమస్ అయిన సంగతి తెలిసిందే.

## రెండు ఇంట్రెస్టింగ్ అప్‌డేట్స్

యంగ్ టైగర్ ఎన్టీఆర్ హీరోగా కేజీఎఫ్, సలార్ చిత్రాల దర్శకుడు ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో ఒక భారీ సినిమా రూపొందబోతున్న విషయం తెల్సిందే. ఇటీవల ఎన్టీఆర్ పుట్టిన రోజు సందర్భంగా నిర్మాణ సంస్థ నుంచి ఇదే ఏడాది సినిమా ప్రారంభం కాబోతుంది అంటూ వచ్చిన ప్రకటన అందరి దృష్టిని ఆకర్షించింది. వీరిద్దరి కాంబో మూవీ కోసం ఫ్యాన్స్ మరియు ప్రేక్షకులు దాదాపు మూడు ఏళ్లుగా ఎదురు చూస్తున్నారు. ఎట్టకేలకు ఈ సినిమా కు సంబంధించిన షూటింగ్ ను ఇదే ఏడాదిలో ప్రారంభించబోతున్నాం అంటూ నిర్మాణ సంస్థ నుంచి వచ్చిన ప్రకటనతో ఫ్యాన్స్ ఫుల్ హ్యాపీగా ఉన్నారు. ఇదే సమయంలో సినిమా గురించి రకరకాలుగా పుకార్లు షికార్లు చేస్తున్నాయి. కొన్ని పుకార్లలో కొంత నిజం ఉందేమో అనిపిస్తూ ఉంది. తాజాగా వినిపిస్తున్న రెండు పుకార్లు సినిమా స్థాయిని అమాంతం పెంచే విధంగా ఉన్నాయి. ఈ రెండు పుకార్లు నిజం అవ్వాలని ఫ్యాన్స్ గట్టిగా కోరుకుంటారు. ఇంతకు ఆ పుకార్లు ఏంటి అంటే.. మొదటిది ఈ సినిమాలో ఎన్టీఆర్ ను రెండు విభిన్నమైన పాత్రల్లో దర్శకుడు ప్రశాంత్ నీల్ చూపించే విధంగా కథ ఉంటుందట. ఒక పాత్ర మరీ వైల్డ్ గా ఉండటంతో పాటు కాస్త నెగటివ్ టచ్ తో ఉంటుందని అంటున్నారు. ఇక ఈ సినిమాలో ఎన్టీఆర్‌కి జోడీగా ఒక హీరో యిన్‌గా కియారా అద్వానీ నటించబో తుందట. ఈ రెండు పుకార్లు సినిమా పై జనాల్లో ఆసక్తిని పెంచే విధంగా ఉన్నాయి అనడంలో సందేహం లేదు. ఆకట్టుకునే విధంగా వీరి కాంబో ఉంటుంది అనే నమ్మకం ప్రతి ఒక్కరిలో ఉంది. ఈ ఏడాదిలో సినిమా ప్రారంభం అయితే వచ్చే ఏడాది ద్వితీయార్థం కు సినిమా విడుదల అవ్వడం ఖాయం గా సమాచారం అందుతోంది.





# ఆయన 360 డిగ్రీల కంటే ఎక్కువే

విశ్వ నటుడు కమల్ హాసన్ నటన గురించి చెప్పేదేముంది? నటనలో ఆయన కొట్టే నటుడు మరొకరున్నారా? అంటే అందుకు ఛాన్సే లేదంటరంతా. అలాంటి గ్రేట్ ఆర్టిస్ట్ కాబట్టే లోకనాయకుడిగా నీరాజనాలు అందుకుంటున్నారు. వెండి తెరపై ఆయన చేసినన్ని ప్రయోగాలు మరో నటుడు చేయలేదు. ఎలాంటి పాత్రలోనైనా పరకాయ ప్రవేశం చేయగల నటుడు. ఆయన మ్యాకప్ వేసుకుంటే? ఆ పాత్రకే వన్నె తెచ్చేస్తారు. అందుకే ఎన్ని అవతారలైనా ఎత్తగల గొప్ప నటుడిగా సినీ జగత్తులో నీరాజనాలు అందుకుంటున్నారు. %ఖుబంవఖఅఎబ్వ హీరో సామ్యంపై సీనియర్ నటి అభిప్రాయం తాజాగా కమల్ నటన గురించి స్టార్ డైరెక్టర్ శంకర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేసారు. వీరిద్దరి కాంబినేషన్ లో తెరకెక్కిన %-%భారతీయుడు-2%-% త్వరలో రిలీజ్ అవుతున్న సంగతి తెలిసిందే. ఈ సినిమా ప్రచారంలో భాగంగా కమల్ నటన గురించి శంకర తనదైన శైలిలో చెప్పుకొచ్చారు. అదేంటో ఆయన మాటల్లోనే...%-% భారతీయుడు తాత మంచి వాళ్లకు మంచి వాడు. చెడ్డవాళ్లకు చెడ్డవాడు. కమల్ హాసన్ 360 డిగ్రీల కంటే ఎక్కువ డిగ్రీ నటించే సత్తా ఉన్న నటుడు. 7 రోజుల పాటు మ్యాకప్ తోనే నటించారు. ఆయనలాంటి నటుడు ప్రపంచంలోనే లేరు. నాతో భారతీయుడు, ఆసినిమాకి కొనసాగింపుగా మరో సినిమాలు చేయడం ఆనం దంగా ఉంది. ఈ రెండు భారతీయుడు కంటే పెద్ద విజయం సాధిస్తాయి. సాధారణంగా ఏ సినిమా గురించి ఇంతలా మాట్లాడను. కానీ సినిమా గురించి మాట్లాడాలి అనిపించి మాట్లాడుతున్నాను అని అన్నారు. శంకర్ చేసిన వ్యాఖ్యలు ఎంతో ఇంట్రెస్టింగ్ గా అనిపిం చాయి. కమల్ ని ఏకంగా ప్రపంచంలోనే గొప్ప నటుడిగా కీర్తించారు. శంకర్ లాంటి గ్రేటే క్రియేటర్ కమ్ మేకర్ అలాంటి కితాబు ఇవ్వడం అంటే చిన్న విషయం కాదు. ఈసినిమాపై భారీ అంచనాలు ఉన్న సంగతి తెలిసిందే. ప్రచార చిత్రాలు పెద్దగా ఊపు తీసుకురానప్పటికీ అవినీతీ, లంచగొండి తనం కాన్సెప్ట్ కాబట్టి శంకర్ చెలరేగిపోతారనే అంచనాలైతే అందరి లోనూ ఉన్నాయి. మరోసారి సమాజానికి శంకర్ మార్క్ తుటాలు లాంటి ప్రశ్నలు ఈ సినిమా ద్వారా వెళ్లబోతున్నాయని అంచనా వేస్తున్నారు.

# సాయితేజ్ వదిలేస్తే పిక్ చేశాడా?

మెగా మేనల్లుడు సాయి దుర్గ తేజ్ సినిమాల విషయంలో కాస్త తడబడుతున్నాడు. విరూపాక్ష హిట్ తర్వాత మామయ్య పవన్ కళ్యాణ్‌తో కలిసి బ్రో సినిమాలో స్క్రీన్ షేర్ చేసుకున్న సాయి తేజ్ ఆ సినిమా వల్ల అతనికి ఏమాత్రం ఉపయోగం లేకుండా చేసుకు న్నాడు. బ్రో కమర్షియల్‌గా కూడా సోసోగానే అవ్వడం వల్ల ఆ సినిమా తేజ్ కెరీర్‌పై అంత ఇంపాక్ట్ చూపించలేదు. ఐతే బ్రో పూర్తైన సందర్భంలోనే మాస్ డైరెక్టర్ సంపత్ నందితో ఒక సినిమా ప్లాన్ చేశాడు సాయి దుర్గ తేజ్. గాంజా శంకర్ అంటూ టైటిల్ కూడా ఫిక్స్ చేశారు. సితార బ్యానర్‌లో తెరకె క్కించాల్సిన ఆ సినిమా ఎందుకో ఆగిపోయింది. బడ్జెట్ ఇష్యూస్ వల్ల సినిమా ఆగిందని ఫిల్మ్ నగర్ టాక్. ఇదిలా ఉంటే సంపత్ నంది ఆ సినిమాను మాత్రం వద్దలేదని తెలుస్తుంది. సాయి తేజ్ తో సెట్ అవ్వని ఆ మూవీని మరో హీరో శర్వానంద్ తో ఫిక్స్ చేసుకున్నాడని తెలుస్తుంది. డిఫరెంట్ సినిమాతో తెలుగు ఆడియన్స్‌ని అలరిస్తూ వస్తున్న శర్వానంద్ ప్రస్తుతం శ్రీరాం ఆదిత్య డైరెక్షన్‌లో మనమే సినిమా చేశాడు. ఆ సినిమా ఈ వారం ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సినిమా తర్వాత సంపత్ నందితోనే శర్వానంద్ సినిమా అని టాక్.



# ఒక తమిళుడు దేశాన్ని ఎందుకు పాలించలేడు?



ఇటీవల చెన్నైలో జరిగిన ఇండియన్ 2 ఆడియో ఆవిష్కరణ కార్యక్రమంలో నటుడు-రాజకీయ నాయకుడు కమల్ హాసన్ శక్తివంతమైన ప్రసంగం చేశారు. ఒక తమిళుడు దేశాన్ని ఎందుకు పాలించలేడు? అని ఆయన ప్రశ్నించారు. ఇలా ప్రశ్నించిన మొదటి దక్షిణాది నటుడు నాయకుడు కూడా ఆయనే! ఈ వేడుకకు శంకర్, శింబు, రకుల్ ప్రీత్ సింగ్, కాజల్ అగర్వాల్, అనిరుధ్ రవిచందర్ సహా ఇతర చిత్రబృందం హాజరయ్యారు. విభజించు పాలించు అన్నది బ్రిటీష్ కాలం నాటి నానుడి అని.. వారు భారతదేశాన్ని విడిచిపెట్టినందున.. వారి ఆలోచనలకు అది సమయం అని కమల్‌హాసన్ అన్నారు. దేశం ఐక్యత కోసం పాటుపడాలని కూడా కమల్ అభిలషించారు. నేను తమిళుడిని.. పైగా భారతీయుడిని.. అది నా గుర్తింపు .. నీది కూడా!! సీక్వెల్స్ వెనుక ఉన్న కాన్సెప్ట్ అది అని తెలిపారు. విభజించి పాలించు అనేది బ్రిటిష్ వారి భావన. వారు తిరిగి వెళ్ళడానికి ఇల్లు ఉన్నందున ఇది అప్పట్లో పనిచేసింది. ఇది ఇక పని చేయదు. ఈ రోజు అదే చేయాలని ప్రయత్నిస్తున్న వారు ఎక్కడికి వెళతారో అని నేను ఆశ్చర్యపో తున్నాను అని కమల్ హాసన్ అన్నారు. తమిళ రాజకీయ నాయకులు దేశాన్ని పాలించాలనే తన కల గురించి కమల్ బహిరంగ వేదికపై ఓపెనయ్యారు. ప్రతి ఊరు నీ నగరమే.. అందరూ నీ బంధువులే. మన రాష్ట్రానికి వచ్చిన వారికి ప్రాణ దానం చేయడంలో పేరుగాంచారు. ఒక తమిళుడు దేశాన్ని పాలించే రోజు ఎందుకు రాకూడదు? ఇది నా దేశం.. దాని లోని ఐక్యతను మనం కాపాడుకోవాలి.. అని ఉద్విగ్నమైన ప్రసంగంతో ఈవెంట్ ని కమల్ రక్తి కట్టించారు. కమల్ హాసన్ నటించిన ఇండియన్2 (భారతీయుడు2) జూలై 12న థియేటర్లలోకి రానుంది. ఈ చిత్రంలో సిద్ధార్థ్, రకుల్ ప్రీత్ సింగ్, కాజల్ అగర్వాల్, ప్రియా భవానీ శంకర్, కాళిదాస్ జయరామ్, సముద్రఖని, బాబీ సింహా, జార్జ్ మారియన్ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. అనిరుధ్ రవిచందర్ సంగీతం అందించిన ఈ చిత్రాన్ని లైకా ప్రొడక్షన్స్ నిర్మించింది. భారతీయుడు2, భారతీయుడు 3 అనే రెండు భాగాలుగా ఈ చిత్రం విడుదల కానుంది. ఈ చిత్రం కోసం అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తు న్నారు. ఇండియన్ 3 వచ్చే ఏడాది ప్రారంభంలో విడుదలయ్యే అవకాశం ఉంది.



# 150 కోట్లు రెమ్యూనరేషన్

ఇళయదళపతి విజయ్ ప్రస్తుతం వెంకట్ ప్రభు దర్శకత్వంలో గోట్ అనే మూవీ చేస్తున్నాడు. భారీ బడ్జెట్ తో సైన్స్ ఫిక్షన్ జోనర్ లో టైం ట్రావెల్ కాన్సెప్ట్ తో ఈ చిత్రం రెడీ అవుతోంది. మూవీలో విజయ్ మూడు విభిన్నమైన పాత్రలలో కనిపిస్తాడనే మాట వినిపిస్తోంది. విజయ్ ఇప్పుడు చేయబోతున్న సినిమాలకు 150 కోట్ల రేంజ్ లో రెమ్యునరేషన్ తీసుకుంటున్నట్లు టాక్ గట్టిగానే వస్తోంది. దీని తర్వాత విజయ్ తన కెరియర్ లో చివరి చిత్రం చేయనున్నాడు. ఆ సినిమా తర్వాత పూర్తిగా రాజకీయాలలో బిజీ కావాలనేది అతని టార్గెట్. దీనిపై ఇప్పటికే క్లారిటీ ఇచ్చేశాడు. అలాగే పార్టీ ఏర్పాటు చేసి రాజకీయ కార్యకలాపాలు కూడా కొనసాగిస్తున్నారు. రెండేళ్ల తర్వాత రాబోయే తమిళనాడు ఎన్నికలే లక్ష్యంగా విజయ్ రాజకీయ కార్యాచరణ ఉంది. ఇదిలా ఉంటే విజయ్ తన చివరి సినిమా కోసం చాలా మంది దర్శకులు చెప్పిన కథలు విజయ్ విన్నారు. ఫైనల్‌గా హెచ్ వినోత్‌తో మూవీ చేయడానికి ఒకే చెప్పారు. అతని కథ విజయ్‌కి బాగా కనెక్ట్ అయ్యింది. అయితే ఈ సినిమాకి 250ం కోట్ల వరకు బడ్జెట్ అవుతుందని టాక్ వినిపిస్తోంది. విజయ్ చివరి సినిమాని నిర్మించడానికి డివివి దానయ్య ముందుగా రెడీ అయ్యారు. అయితే హెచ్ వినోత్ కథ ఫైనల్ అయ్యాక బడ్జెట్ డిస్కషన్ లో డివివి దానయ్య వెనక్కి తగ్గారు. ఇప్పటి వరకు ఒక్క బ్లాక్ బస్టర్ లేని దర్శకుడి మీద 250 కోట్ల బడ్జెట్ ఖర్చు చేయడం అంటే రిస్క్ అని భావించి ఆగిపోయారంట. తరువాత ఈ మూవీ కోసం కెవిఎన్ ప్రొడక్షన్స్ తో చర్చలు జరిపారు. అయితే ఆ నిర్మాణ సంస్థ కూడా భారీ బడ్జెట్ చెప్పేసరికి వెనక్కి తగ్గారంట. జస్ట్ చిన్న బేరం పెండింగ్! తమిళంలో శంకర్, అట్లీ, లోకేష్ కనగరాజ్ ల మీద మాత్రమే నిర్మాతలు భారీగా ఖర్చు పెట్టడానికి ముందుకొ స్తున్నారు. ఈ జాబితాలోకి కంగువతో శివ వచ్చారు. అయితే ఇతర డైరెక్టర్స్ తో రిస్క్ చేయడానికి సాహసించడం లేదు. విజయ్ మార్కెట్ ఎక్కువగానే ఉన్న ఎందుకనో నిర్మాతలు మాత్రం ధైర్యం చేయడం లేదంట. అందుకే ఈ మూవీ అఫీషియల్ ఎనౌన్సమెంట్ ఆలస్యం అవుతుందని టాక్ వినిపిస్తోంది. ఒక వేళ వినోత్ కాకుండా స్టార్ డైరెక్టర్సలలో ఒకరితో ప్లాన్ చేస్తే నిర్మాతలు ముందుకొచ్చే ఛాన్స్ ఉంది. మరి ఈ విషయంలో విజయ్ ఎలాంటి ఆలోచనతో ఉన్నారనేది తెలియాల్సి ఉంది.

# క్రేజీ రీమేక్‌లో కుషీకపూర్

తమిళంతో పాటు తెలుగు లో కూడా సూపర్ హిట్ అయిన 'లవ్ టుడే' చిత్రం హిందీ రీమేక్ కు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ప్రస్తుత కాలంలో ప్రేమ ఎలా ఉంది అనే విషయాన్ని ఈ సినిమాలో చూపించడం జరిగింది. యూనివర్శిల్ సబ్జెక్ట్ అవ్వడంతో ఈ సినిమా ను హిందీలో రీమేక్ చేయబోతున్నారు. ప్రదీప్ రంగనాథన్ హీరోగా నటించడంతో పాటు లవ్ టుడే కి దర్శకుడిగా వ్యవహరించిన విషయం తెల్సిందే. యువన్ శంకర్ రాజా సంగీతం అందించడంతో మ్యూజికల్ హిట్ గా నిలిచింది. ఇప్పుడు హిందీలో ఈ సినిమాకు అద్వైత్ చందన్ దర్శకత్వంలో రీమేక్ కు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ రొమాంటిక్ లవ్ స్టోరీ మూవీ లో అమీర్ ఖాన్ వారసుడు జునైద్ ఖాన్ హీరోగా నటించబోతున్నాడట. హీరోయిన్ పాత్రకు గాను అతిలోక సుందరి శ్రీదేవి చిన్న కూతురు, జాన్వీ కపూర్ చెల్లి అయిన ఖుషి కపూర్ ను ఎంపిక చేయడం జరిగిందనే వార్తలు వస్తున్నాయి. ఈ మధ్య కాలంలో జునైద్ ఖాన్ బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తూ బిజీగా ఉన్నాడు. ఇప్పటికే మహారాజా అనే సినిమాను పూర్తి చేశాడు. ఆ సినిమా డైరెక్ట్ ఓటీటీ ద్వారా ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. మరో సినిమాను సాయి పల్లవితో కలిసి జునైద్ ఖాన్ నటిస్తున్న విషయం తెల్సిందే. ఇప్పుడు జునైద్ ఖాన్‌తో లవ్ టుడే సినిమా రీమేక్ ను ప్లాన్ చేసిన నేపథ్యంలో అందరి దృష్టిని ఆకర్షించారు. అమీర్ ఖాన్ వారసుడు పెద్ద సినిమాలతో కాకుండా ఇలాంటి చిన్న చిన్న సినిమాలతో ఇండస్ట్రీలో అడుగు పెట్టడం ఆశ్చర్యంగా ఉందంటూ కొందరు కామెంట్స్ చేస్తే మరి కొందరు జునైద్ ఖాన్ లవ్ టుడే లో హీరో పాత్రకు న్యాయం చేయగలడా అనే అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.


















హనీమూన్ ఎక్స్‌ప్రెస్

ఫొటోలుః హర్షవర్ధన్

# బిగ్ బాస్ కొత్త సీజన్ హోస్ట్ మార్పు వెనక?

బిగ్ బాస్ మునుపటి సీజన్ భారీ విజయం సాధించడంతో జియో సినిమా మూడవ సీజన్‌ను త్వరలో ప్రారంభించడానికి సిద్ధంగా ఉంది మునుపటి సీజన్ భారీ విజయం సాధించడంతో జియో సినిమా మూడవ సీజన్‌ను త్వరలో ప్రారంభించడానికి సిద్ధంగా ఉంది. షో కొత్త సీజన్‌లో పోటీదారులు ఎవరెవరు? అనేదానిపై సర్వత్రా ఉత్కంఠ నెలకొనగా.. ఈ సీజన్‌కు ఎవరు హోస్ట్‌గా కనిపిస్తారనే దానిపైనా ఊహాగానాలు సాగుతున్నాయి. ప్రస్తుతం ఓ ముగ్గురు ప్రముఖులు పోటీలో ఉన్నారనేది గుసగుస. రియాలిటీ షో 3వ సీజన్‌ను హోస్ట్ చేయడానికి సల్మాన్ ఖాన్, కరణ్ జోహార్, అనిల్ కపూర్ పోటీలో ఉన్నారని మీడియాలో కథనాలొస్తున్నాయి. అయితే జియో సినిమాస్ ఇటీవలి ప్రోమో ఈ సీజన్‌లో షో హోస్ట్‌గా అనిల్ కపూర్‌ను ఖరారు చేసారని స్పష్టతనిచ్చింది. ప్రోమోలోని వాయిస్ ఓవర్ ఏక్దమ్ ఝూకాస అనిల్ కపూర్ కి ఉన్న పాజిబిలిటీని రివీల్ చేసింది. తాజా కథనాల ప్రకారం.. అనిల్ కపూర్‌కు సల్మాన్ ఖాన్ కంటే తక్కువ వేతనం లభిస్తుందని తెలిసింది. సల్మాన్ ఖాన్ ఒక్కో ఎపిసోడ్‌కి 12 కోట్లు వసూలు చేస్తుండగా, అనీల్ కపూర్ ఒక్కో ఎపిసోడ్‌కు 2 కోట్లు వసూలు చేస్తున్నాడని కూడా కథనాలొస్తున్నాయి. ప్రస్తుతా నికి ఇవన్నీ ఊహాజనిత గణాంకాలు మాత్రమే.. అయితే రియాలిటీ షోకి అనిల్ కపూర్ ఎలాంటి ఫ్లేవర్‌ని తీసుకు వస్తాడో అన్నది ఆసక్తికరం. అనిల్ కపూర్ ఇంతకుముందు కలర్స్ టీవీ కోసం 24 అనే షోని హోస్ట్ చేసారు. గ్యాప్ తర్వాత బిగ్ బాస్ 3తో హోస్ట్‌గా కంబ్యాక్ అవుతున్నాడు. బిగ్ బాస్ కొత్త సీజన్‌లో పాల్గొనడానికి మాక్స్‌టర్న్, షెహ జాదా ధామి, ప్రతీక్షా తహెూన్‌ముఖే, రోహిత్ జింజుర్కే సహా పలువురు ప్రముఖులను సంప్రదించారని తెలిసింది. షో మునుపటి సీజన్ భారీ విజయాన్ని సాధించిగా, ఇంట ర్నెట్ సంచలనం ఎల్విష్ యాదవ్ కిరీటం గెలుచుకున్నాడు.




# బిగ్‌బాస్8 మరింత లేట్ అవుతుంది

సూపర్ హిట్ రియాలిటీ షో బిగ్ బాస్ ఇప్పటివరకు 7 సక్సెస్ ఫుల్ సీజన్లు పూర్తి చేసుకుంది. హిందీలో 15 సీజన్లకు పైగా పూర్తి చేసుకున్న బిగ్ బాస్ తెలుగులో మాత్రం 7 సీజన్లు పూర్తి చేసుకుంది. సీజన్ 7 విన్నర్ గా పల్లవి ప్రశాంత్ గెలిచిన వెంటనే అరెస్ట్ అవ్వడం.. రన్నరప్ అమర్ దీప్ కారు మీద ప్రశాంత్ ఫ్యాన్స్ దాడి చేయడం కాస్త ఇబ్బందిగానే అనిపించింది. బిగ్ బాస్ సీజన్ 7 టైం లో జరిగిన రచ్చ ని దృష్టిలో ఉంచుకుని సీజన్ 8 లో అవి రిపీట్ అవ్వకుండా జాగ్రత్త పడుతున్నారు బిగ్ బాస్ టీం. బిగ్ బాస్ తెలుగు సీజన్ 8లో కంటెస్టెంట్స్ గా ఎవరెవరు ఉంటారో ఇంకా ఫైనల్ కాలేదు. అయితే ఇప్పటికే బిగ్ బాస్ సీజన్ 8 లో కన్ ఫరండ్ కంటెస్టెంట్స్ వీళ్లే అంటూ కొందరు బిగ్ బాస్ రివ్యూయర్స్ డప్పు కొట్టడం మొదలు పెట్టారు. బిగ్ బాస్ చూసే వాళ్లంతా బిగ్ బాస్ రివ్యూయర్స్ ని కూడా ఎంకరేజ్ చేస్తున్నారు. ఇదిలా ఉంటే బిగ్ బాస్ సీజన్ 8 జూన్, జూలైలో మొదలు పెడతారేమో అనుకున్న ఫ్యాన్స్ కి షాకింగ్ న్యూస్ బయటకు వచ్చింది. బిగ్ బాస్ సీజన్ 8 సెప్టెంబర్ లో మొదలు పెడతారని లేటెస్ట్ టాక్. అయితే ఇప్పటికే సెలక్షన్ ప్రాసెస్ మొదలు పెట్టారని తెలుస్తుంది. ఆల్రెడీ లాస్ట్ సీజన్ లో సెలెక్ట్ అయినా ఏవో కారణాల వల్ల ఆగిపోయిన కొందరు ఈసారి కంటెస్టెంట్స్ గా వస్తారని తెలుస్తుంది. ఈసారి కూడా సెలబ్రిటీ కంటెస్టెంట్స్ తో షోని మరింత రసవత్తరంగా మార్చాలని చూస్తున్నారు బిగ్ బాస్ టీం. బిగ్ బాస్ సీజన్ 8 కి హోస్ట్ గా నాగార్జుననే కన్ఫర్మ్ అంటున్నారు. ప్రతి సీజన్ కంటెస్టెంట్స్ మాదిరిగానే హోస్ట్ విషయంలో కూడా మార్పు ఉంటుందని అనుకోగా నాగార్జున హోస్ట్ గా చేయడానికి ఎలాంటి ఇబ్బంది లేదని చెప్పడంతో మళ్లీ కింగ్ ని కొనసాగించేలా ప్లాన్ చేస్తున్నారట. బిగ్ బాస్ సీజన్ 8 లో కంటెస్టెంట్స్ విషయంలో కూడా టీం చాలా జాగ్రత్త వహిస్తున్నట్టు తెలుస్తుంది. సీజన్ 7 లో జరిగిన తప్పులు రిపీట్ అవ్వకూడదని ఈసారి కండీషన్స్ మరింత కఠినంగా చేస్తున్నారని తెలుస్తుంది. మరి బిగ్ బాస్ సీజన్ 8 లో ఎవరెవరు కంటెస్టెంట్స్ వస్తారన్నది త్వరలో అఫీషియల్ గా తెలుస్తుంది.




# గుప్పెడెంత మనసుకి షాక్

వాస్తవానికి 'కార్తీక దీపం' సీరియల్ నుఢీ కొట్టి మొదటి ప్లేస్ కు చేరుకున్న గుప్పెడంత మనసు సీరియల్ పరిస్థితి అత్యంత దారుణంగా ఉంది. కార్తీక దీపం సీరియల్ ఎండ్ కార్డు పడిన తర్వాత గుప్పెడంత మనసు మొదటి ప్లేస్ ను దక్కించుకుంది. అయితే ఓ వైపు ఫ్యామిలీ నేపథ్యం.. కూతుళ్ళ పెళ్లి కోసం తల్లి పడే తపన వంటి కథతో బ్రహ్మముడి సీరియల్ రోజు రోజుకీ ప్రేక్షకాదరణ సొంతం చేసుకోవడం.. మరోవైపు గాడి తప్పిన కథతో గుప్పెడంత మనసు ప్రేక్షకాదరణ కోల్పోయింది. తెలుగు తెరపై ఎన్ని ప్రోగ్రామ్స్, సినిమాలు , విభిన్న కార్యక్రమాలు వచ్చినా సీరియల్స్ స్థానం వెరీ వెరీ స్పెషల్. బుల్లి తెర ప్రేక్షకులను సీరియల్స్ ఆకట్టుకుని



అగ్రస్థానంలో సంవత్సరాలకు సంవత్సరాలు కొనసాగుతూనే ఉంటాయి. తెలుగు బుల్లి తెరపై స్టార్ మా లో ప్రసారం అవుతున్న సీరియల్స్ టాప్ రేంజ్ లో దూసుకుపోతూ ఎంటర్టైన్మెంట్ ఛానల్స్ లో మొదటి ప్లేస్ లో దూసుకుపోతోంది. అయితే గత వారం వరకూ టాప్ 5 సీరియల్స్ లో స్టార్ మా లో ప్రసారం అయ్యేవి ఉండేవి.. కాగా ఈ వారం జీ తెలుగులో ప్రసారం అవుతున్న రెండు సీరియల్స్ టాప్ 5 లో చోటు దక్కించుకున్నాయి. స్టార్ మా లో కార్తీక దీపం సీరియల్ ప్లేస్ లో ప్రసారం అవుతున్న బ్రహ్మముడి సీరియల్ మొదటి ఎపిసోడ్ నుంచి ప్రేక్షకుల ఆదరణను సొంతం చేసుకుంది. గుప్పెడంత మనసును వెనక్కి నెట్టి మొదటి ప్లేస్ ను దక్కించుకుంది. వాస్తవానికి 'కార్తీక దీపం' సీరియల్ నుఢీ కొట్టి మొదటి ప్లేస్ కు చేరుకున్న గుప్పెడంత మనసు సీరియల్ పరిస్థితి అత్యంత దారుణంగా ఉంది. కార్తీక దీపం సీరియల్ ఎండ్ కార్డు పడిన తర్వాత గుప్పెడంత మనసు మొదటి ప్లేస్ ను దక్కించుకుంది. అయితే ఓ వైపు ఫ్యామిలీ నేపథ్యం.. కూతుళ్ళ పెళ్లి కోసం తల్లి పడే తపన వంటి కథతో బ్రహ్మముడి సీరియల్ రోజు రోజుకీ ప్రేక్షకాదరణ సొంతం చేసుకోవడం.. మరోవైపు గాడి తప్పిన కథతో గుప్పెడంత మనసు ప్రేక్షకాదరణ కోల్పోయింది.

స్టార్ మా లో ప్రసారం అవుతున్న బ్రహ్మ ముడి 11.24 రేటింగ్ తో మొదటి ప్లేస్ లో ఉండగా.. నాగ పంచమి 10.65 రేటింగ్ తో రెండో స్థానంలో కొనసాగుతుంది. ఇకస్టార్ మా లో ప్రసారం అవుతున్న కృష్ణ ముకుంద మురారి 10.59 రేటింగ్ తో మూడో స్థానంలో కొనసాగుతుంది. అయితే ఈ సారి జీ తెలుగులో ప్రసారం అవుతున్న ప్రేమ ఎంత మధురం 7.42 రేటింగ్ తో నాలుగో స్థానంలో .. త్రినయని 7.36 రేటింగ్ తో ఐదో ప్లేస్ లో కొనసాగుతుంది. అయితే ఇప్పటి వరకూ టాప్ 5 స్థానాల్లో ఉన్న గుప్పెడంత మనసు సీరియల్ కనీసం టాప్ టెన్ లో కూడా చోటు దక్కించుకోలేదు.